# Prof. N. Susheela assumed charge as Registrar In-charge of Dravidian University

తేది:04.06.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎన్.సుశీల గారు నియమితులయ్యారు. వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు ఆచార్య ఎన్.సుశీల గారిని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె గురువారం రిజిస్ట్రార్ ఛాంబర్‌లో తన బాధ్యతలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా వర్శిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. వర్శిటీలోని బోధన, బోధనేతర ఉద్యోగులందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

అనంతరం వర్శిటీ  పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

